క్లుప్తంగా

రాజరాజేశ్వరి విగ్రహ ప్రతిష్టాపన


విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

టెక్కలి: స్థానిక పట్టుమహాదేవి కోనేరు గట్టుపై రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో రాజరాజేశ్వరి విగ్రహ ప్రతిష్టాపన బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు తర్లా శివకుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 25 వరకు నిర్వహిస్తున్న ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా బుధవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేశారు.

ఆంగ్లంతో ఉజ్వల భవిష్యత్


ఆంగ్ల భాషోపాధ్యాయుల్ని సత్కరిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్లం తప్పనిసరిగా నేర్చుకోవాలని కొళిగాం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్రనాథ్ పట్నాయక్ అన్నారు. ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్లు మినుచంద్ర మండల్, సోమేశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలు


ఉపకరణాలు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

మందస: ప్రత్యేక అవసరాల పిల్లలకు తోటివారి మద్దతు అవసరమని మందస ఎంఈఓ ఎం.లక్ష్మణరావు అన్నారు. బుధవారం హరిపురం భవిత కేంద్రంలో అలిమికో(కాన్పూర్) స్వచ్ఛంద సంస్థ తరఫున సమగ్ర శిక్షా, మండల విద్యాశాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల చిన్నారులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ


మొక్కలు నాటుతున్న గ్రామస్తులు

కాశీబుగ్గ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా పలాస మండలం కిష్టుపురంలో గురువారం మొక్కలు నాటారు. గ్రామానికి చెందిన బి.ఎస్.కృష్ణంరాజు ఆధ్వర్యంలో గ్రామ పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించారు. ఇప్పటికే గ్రామంలో నలువైపులా మొక్కలు నాటామని, వేసవి నేపథ్యంలో ఎప్పటికప్పుడు నీటిని అందిస్తూ సంరక్షిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కేశవరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మే 10న లోక్ అదాలత్

సోంపేట: సోంపేట కోర్టుల సముదాయంలో మే 10న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి కె.కిషోర్‌బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం సోంపేట కోర్టుల సముదాయంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గంతో కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలన్నారు. సమావేశంలో అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎ.రాము, సోంపేట సీఐ బి.మంగరాజు, మందస, కంచిలి, బారువ ఎస్ఐలు కృష్ణప్రసాద్, పి.పాపినాయుడు, హరిబాబునాయుడు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

హౌసింగ్ గ్రీవెన్స్‌కు 6 వినతులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన హౌసింగ్ గ్రీవెన్స్‌కు ఆరు వినతులు వచ్చినట్లు కమిషనర్ నడిపేన రామారావు ఒక ప్రకటనలోతెలిపారు. టిడ్కోతో పాటు, స్థలం ఉన్నవారు, మంజూరై మధ్యలో ఆగినవారు పలు సమస్యలతో వినతిపత్రాలు ఇవ్వగా.. క్రమేపీ వాటిని పరిష్కరిస్తామని చెప్పారు.

ఉచిత సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్ఛాపురం: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు లేకుండా చేరేందుకు ఈ నెల 28 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కె.అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 25 శాతం సీట్లకు మే 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలుపురేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పదిలో మెరిశారు

- సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- కొనసాగిన బాలికల హవా

పదో తరగతి ఫలితాల్లో ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల విద్యార్థులు సత్తా చాటారు. అద్భుత ఫలితాలతో శభాష్ అనిపించారు. ముఖ్యంగా బాలికలు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఎప్పట్లాగే ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హవా కనబరిచారు. ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించి స్ఫూర్తిగా నిలిచారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గం


అంజలి బెహరా(589)ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


మౌనిక (588)

ఇచ్ఛాపురం రూరల్/ఇచ్ఛాపురం టౌన్: ఇచ్ఛాపురం మండలంలో 1319 మందికి గాను 1016 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ కురమాన అప్పారావు తెలిపారు. తేలుకుంచి గ్రామానికి చెందిన మేరుగు మౌనిక స్థానిక బాలికోన్నత పాఠశాలలో చదివి 588 మార్కులు సాధించింది. ఈదుపురం కంద్రావార్డు ఉన్నత పాఠశాల విద్యార్థిని అంజలి బెహరా 589 మార్కులు సాధించింది.ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో 77శాతం ఉత్తీర్ణత సాధించారు. పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని కదంబాల యామిని 581 మార్కులు సాధించింది.


హత్తి ఉదిత్ (587)


జల్లు అభిజిత్ (587)

కవిటి: మండలంలో 23 ఉన్నత పాఠశాలల నుంచి 1014 మంది పరీక్షలు రాయగా 866 మంది పాసయ్యారు. 85.40శాతం ఉత్తీర్ణత సాధించారు. సహలాలపుట్టుగ జెడ్పీ ఒడియా ఉన్నత పాఠశాల విద్యార్థి హత్తి ఉదిత్ 587 మార్కులతో ఒడియా మీడియంలో టాపర్‌గా నిలిచాడు. ముత్యాలపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జల్లు అభిజిత్ (587) మార్కులతో ప్రభుత్వ స్కూల్స్‌లో టాపర్‌గా నిలిచాడు. ప్రైవేట్ విద్యా సంస్థలలో ఆర్.బెలగాం ఆర్‌కే మోడల్ స్కూల్ విద్యార్థి గుజ్జు ప్రశాంత్ 589 మార్కులు సాధించాడు. రాజపురం ఏపీమోడల్ స్కూలో 83శాతం ఫలితాల్ని సాధించినట్టు ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు తెలిపారు.


పపున్ ప్రధాన్(589)ను అభినందిస్తున్న డోల గోవిందపురం హైస్కూల్ ఉపాధ్యాయులు


పూజా బెహరా (587)


దుంప సాయి శిరీష (592)

కంచిలి: మండలంలో 639 మంది విద్యార్థులకు గాను 515 మంది పాసయ్యారు. 80.6 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. డోలగోవిందపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఒడియా మీడియం విద్యార్థి పపున్ ప్రధాన్ 589 మార్కులు, ముండ్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పూజ బెహరా 587, జ్యోతి బెహరా 586 మార్కులు సాధ/ంచారు. మఠంసరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్లో 96 మందికిగాను 96 మంది ఉత్తీర్ణులయ్యారు. కంచిలి కేంద్రంగా ఉన్న జెఎంజె ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని దుంప సాయి శిరీష 592 మార్కులు, వైష్ణవి బిసాయి 589 మార్కులు సాధించారు.


గుల్ల స్రవంతిని(588) అభినందిస్తున్న ఎంఈఓను ఎస్.జొరాడు, ఉపాధ్యాయులు


శ్రీహర్ష(584)

సోంపేట: మండలంలో 1066 మంది విద్యార్థులకు గాను 885 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇస్కలపాలేం మత్స్యకార గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని గుల్ల స్రవంతి స్థానిక ఉన్నత పాఠశాలలో చదివి 588 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. విద్యార్థిని ఎంఈఓ ఎస్.జొరాడు, ఉపాధ్యాయులు అభినందించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. కీలు శ్రీహర్ష 584 మార్కులు సాధించారు. మామిడిపల్లి విద్యార్థిని టి.ప్రసన్న 583 మార్కులు సాధించింది.

టెక్కలి నియోజకవర్గం


జె.నవ్య (590)

టెక్కలి: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 77.30 ఉత్తీర్ణత శాతం నమోదైంది. మొత్తం 727 మంది విద్యార్థులకు గాను 562 మంది ఉత్తీర్ణత సాధించారు.ఎంజేపీ ఏపీ బాలికల పాఠశాలకు చెందిన జె.నవ్య (590), సీతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.వేణుగోపాల్ (586), మార్కులు సాధించారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించి 254 మందికి గాను 239 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తమ్మీద మండలంలో 81.65 శాతం ఉత్తీర్ణత సాధించారు.


ఎం.వేణుగోపాల్ (586)


గిన్ని అనుష్క (588)


జస్వంత్ సాయి (582)

నందిగాం: మండలంలో 14 ఉన్నత పాఠశాలలు, రెండు గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ఒక గురుకులం, ఒక కేజీబీవీ, ఒక ప్రైవేటు పాఠశాల నుంచి 508 మంది పరీక్షలకు హాజరుకాగా 404 మంది పాసయ్యారు. 79.52 శాతం ఉత్తీర్ణత సాధించారు. కణితూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని గిన్ని అనుష్క 588 మార్కులతో మండల టాపర్‌గా నిలువగా, లఖిదాసుపురం ఉన్నత పాఠశాల విద్యార్థి బాలక జస్వంత్ సాయి 582 మార్కులు సాధించారు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు.

టెక్కలి: కోటబొమ్మాళి మండలంలో 11 ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక ఎంజేపీలో 732 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 671 మంది ఉత్తీర్ణత సాధించారు. 91.67 శాతం ఉత్తీర్ణత సాధించారు. కోటబొమ్మాళి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.కీర్తిక 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. లఖిందిడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.దివ్య 584 మార్కులు సాధించింది. చిన్న బమ్మిడి, కేజీబీవీలు శతశాతం ఉత్తీర్ణత సాధించారు.


కొన్న వసంత కుమార్ (589)


చెక్క సమజ్ఞ (584)

సంతబొమ్మాళి: మండలంలో 13 పాఠశాలలకు సంబంధించి 650 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 557 మంది పాసయ్యారు. 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. సంతబొమ్మాళి కేజీబీవీ, మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. సంతబొమ్మాళి హైస్కూల్ విద్యార్థి కొన్న వసంతకుమార్ 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు.దండుగోపాలపురం పాఠశాల విద్యార్థి చెక్క సమజ్ఞ 584 మార్కులు సాధించాడు.

పలాస నియోజకవర్గం


విద్యార్థులను అభినందిస్తున్న బ్రాహ్మణతర్లా ఉపాధ్యాయులు


సీహెచ్ శ్రావ్య లలితాంజలి (597)


బదకల దీక్ష (589)


కొనసల వీన (587)


జోగ నిరోషా (585)

కాశీబుగ్గ/పలాస: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలో కాశీబుగ్గ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. కొనపల వీన 587 మార్కులు సాధించింది. పలాస హైస్కూల్ విద్యార్థిని బి.గాయత్రి 584, చినబడం హైస్కూల్ విద్యార్థిని యామినిదుర్గ 581, పలాస ఎంజేపీ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థి టి.మయూరి 582 మార్కులు సాధించారు. బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన జీడి కార్మికురాలి బిడ్డ జోగ నిరోషా 585 మార్కులు సాధించింది. ఈ పాఠశాలలో 112 మందికి గాను 93 మంది ఉత్తీర్ణత సాధించారు. రెంటికోట హైస్కూల్ విద్యార్థి రాజేశ్వరి పాణిగ్రాహి 579 మార్కులు సాధించాడు. బొడ్డపాడు పంచాయతీ మామిడిపల్లి గ్రామానికి చెందిన బదకల దీక్ష 589 మార్కులు సాధించింది. తండ్రి దానయ్య బీఎస్ఎఫ్ జవాన్‌గా పనిచేస్తున్నారు.టెక్కలిపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కవల విద్యార్థినులు మద్దు త్రోషిణి 556, మద్దు తోరణి 549 మార్కులు సాధించారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని సీహెచ్ శ్రావ్య లలితాంజలికి 597 మార్కులు సాధించింది.


ఎల్.అఖిల్ సాయి (589)

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు మండలంలో 79.41 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటరమణ తెలిపారు. పాతటెక్కలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్.అఖిల్ సాయి 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. ప్రభుత్వ బడుల్లో 709 మంది పరీక్ష రాయగా 563 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.


హవిషా గాంధీ(592)కి స్వీట్ తినిపిస్తున్న కుటుంబ సభ్యులు

మందస: మండలంలో పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. హరిపురం గ్రామానికి చెందిన పేదింట విద్యా కుసుమం కొంచాడ హవిషా గాంధీ 592 మార్కులతో సత్తాచాటింది. తండ్రి కొంచాడ సాయిరాం కరోనా సమయంలో మృతి చెందడంతో తల్లి కొంచాడ మిల్లి కష్టపడి చదివించింది. రామకృష్ణపురంలోని సత్యసాయి విద్యా విహార్ స్కూల్‌లో చదివి ఉత్తమ ఫలితం సాధించింది. సిరిపురం హైస్కూల్ విద్యార్థిని కొండపల్లి దీపిక 590, కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని పైల కీర్తన 590 సాధించారు. సూర్యోదయ స్కూల్ విద్యార్థిని నెయ్యల మణిశరణ్ 589, ఎస్.ఆర్.ఎస్.ఎం.జిల్లా పరిషత్ ఉన్నాత పాఠశాల విద్యార్థిని సంజన బెహరా 588 మార్కులు సాధించారు.


కొండపల్లి దీపిక (590)


పైల.కీర్తన (590)

భూసార పరీక్షలు తప్పనిసరి

ఇచ్ఛాపురం రూరల్: భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగిస్తే పెట్టుబడులు తగ్గడంతో పాటు మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి టి.భార్గవి అన్నారు. బుధవారం వ్యవసాయ సిబ్బందితో కలిసి లొద్దపుట్టి పరిసర ప్రాంతాల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 ఖరీఫ్ పంట కాలానికి మండంలో 662 మట్టి నమూనాల సేకరణకు రైతు సేవా కేంద్రాలకు లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. పచ్చిరొట్ట, పశువుల పేడ, సేంద్రీయ ఎరువులతో సాగు ప్రణాళికలు చేసుకుంటే రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.


లొద్దపుట్టిలో మట్టి నమూనాలు సేకరిస్తున్న ఏఓ భార్గవి, సిబ్బంది

నైపుణ్యాలు తప్పనిసరి

శ్రీకాకుళం అర్బన్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషలో నైపుణ్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు అన్నారు. కళాశాలలో బుధవారం ఆంగ్ల భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషలో నైపుణ్యం సంపాదించడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు.

పదిలో ప్రభంజనం

వజ్రపుకొత్తూరు రూరల్: పదో తరగతి ఫలితాల్లో పూండి గోవిందపురంలోని వివేకానంద భారతి విద్యా సంస్థలు విజయదుందుభి మోగించాయి. ఈ ప్రాంతంలో 37 ఏళ్లగా దిగ్విజయంగా నడుపుతూ వజ్రపుకొత్తూరు, నందిగాం, సంతబొమ్మాళి మండలాలకు చెందిన ఎంతోమంది విద్యార్థుల భవితకు బంగారు బాట వేసిన వివేకానంద భారతి ఈ ఏడాది కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించింది. పి.పవన్ (592/600), పి.సింధుజ (578/600) మార్కులతో సత్తాచాటారు. వీరిని విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.సోమేశ్వరరావు అభినందించారు.


పి.పవన్ (592)


పి.సింధుజ (578)

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి


టెక్కలి: ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న ఏబీవీపీ, బీజేపీ కార్యకర్తలు

టెక్కలి: జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా టెక్కలిలో ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్‌కుమార్, బీజేపీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఉగ్రవాదం నశించాలని, హిందువుల ఐక్యత వర్ధిల్లాలని, పాకిస్థాన్ డౌన్‌డౌన్, టెర్రరిజం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.

- ఇచ్ఛాపురం టౌన్: జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని జనసేన పార్టీ నాయకులు ఖండించారు. బుధవారం మృతుల కుటుంబాలకు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి దాసరి రాజు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.
- కాశీబుగ్గ: పహల్గావ్‌లో పర్యాటకులపై కాల్పులు హేయమైన, పిరికిపంద చర్య అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణయాదవ్ అన్నారు. పలాసలో బుధవారం ఆయన మాట్లాడుతూ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం దారుణమన్నారు. నిందితులకు కఠిన శిక్ష తప్పదన్నారు.

కేజీబీవీల్లో ఉత్తమ విద్య

- పేదబాలికలకు ఉచితంగా రెసిడెన్షియల్ విద్య
- అడ్మిషన్లకు వెల్లువెత్తుతున్న దరఖాస్తులు

కవిటి:

కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో చదువుకునేందుకు బాలికలు ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బాలికా విద్యను ప్రోత్సాహించేందుకు మండలానికి ఒక కేజీబీవీని ఏర్పాటుచేసింది. దీనిలో భాగంగా కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లో కేజీబీవీలు ఏర్పా టుచేశారు. ఈ ఏడాది నాలుగు మండలాల్లో 160 సీట్ల కోసం ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు 510 మంది దరఖాస్తులు అందించారు. సోంపేట మండలంలో కేజీబీవీలో ఇంటర్ ఎంపీసీ, కంచిలిలో బైపీసీ, కవిటి, ఇచ్ఛాపురం మండలాల్లో సీఈసీ గ్రూపులు నిర్వహిస్తున్నారు. ఆరో తరగతిలో ప్రవేశాల కోసం 160 సీట్లకు గానూ 366 మంది దరఖా స్తు చేసుకున్నారు. ఏడో తరగతిలో 5 మిగులు సీట్ల కోసం 47 మంది, ఎనిమిదో తరగతిలో 2 సీట్ల కోసం 37 మంది, తొమ్మిదో తరగతిలో 2 సీట్ల కోసం 34 మంది, పదో తరగతిలో 1 సీటు కోసం 2 దరఖాస్తులు అందినట్టు ఆయా కేంద్రాల సిబ్బంది వెల్లడించారు. మొత్తంగా 4 కేజీబీవీల్లో ఈ ఏడాది 368 సీట్లకోసం 1000 మంది విద్యార్థులు దరఖాస్తులు అందించారు.


కొత్తపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం

ఉత్తమ బోధన..

కేజీబీవీ కేంద్రాల్లో ప్రధానంగా ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు రెసిడెన్షియల్ విద్యను అందిస్తున్నారు. అకడమిక్ విద్యతో పాటు వృత్తివిద్యాకోర్సులు కూడా అందిస్తుండటంతో ఇక్కడ చేరేందుకు బాలికలు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రధానంగా హాస్టల్‌లో బాలికలకు రక్షణ అత్యుత్తమ స్థాయిలో ఉండడం కేజీబీవీ కేంద్రాలకు అదనపు గౌరవంగా నిలబెడుతోంది. ఇక్కడ అకడమిక్ విద్యతో పాటు వృత్తివిద్యా కోర్సులైన ఫుడ్ ప్రోసెసింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బ్యూటిఫికేషన్ కోర్సులను కూడా ఆఫర్ చేస్తుండడం విశేషం. దీని ద్వారా ఇక్కడ చదువుకున్న బాలికలకు ఉపాధి అవకాశాలు ఎంతో మెరుగ్గా ఉంటాయి.

సముచిత ప్రాధాన్యం



కేజీబీవీల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. అడమిక్ విద్యను అందించడంతో పాటు వ్యాయామ విద్య, వృత్తి విద్యాకోర్సులను అందిస్తున్నాం. బాలికావిద్యను పటిష్టంగా అమలుచేస్తున్నాం.

– ఎం.నీరజ, జీసీడీఓ

ఉన్నత స్థానమే లక్ష్యం..



మాది ఇచ్ఛాపురం మండలం డొంకూరు. నా తల్లి కొన్నాళ్ల కిందట మరణించింది. కొత్తపాలెం కేజీబీవీలో చేరాను. జీవితంలో ఎలాగైనా ఉన్నత ఉద్యోగంలో స్థిరపడతాననే నమ్మకం పెరిగింది.

– పి.సుజాత, 9వ తరగతి, కొత్తపాలెం కేజీబీవీ

పుస్తక పఠనం అలవర్చుకోవాలి



పుస్తక దినోత్సవంలో ఉపాధ్యాయులు

పలాస: తల ఎత్తుకునేలా చేసేదే పుస్తకమని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్వీ రమణరావు చెప్పారు. పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఆంగ్ల రచయిత విలియం షేక్స్‌పియర్ జయంతి, వర్ధంతి సందర్భంగా ఆంగ్ల భాషాదినోత్సవం నిర్వహించారు. షేక్స్‌పియర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు,హిందీ, ఆంగ్లం పుస్తక రచయతల 100 మంది ఛాయాచిత్రాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు కథలు, స్పెల్‌బీ కథల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరరావు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, పద్మలోచన్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సిరిమానోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

శ్రీకాకుళం పాతబస్టాండ్: పాత శ్రీకాకుళంలో మే 6 నుంచి జూన్ 10వ తేదీ వరకు జరగనున్న శ్రీశ్రీశ్రీ గ్రామదేవతల సిరిమాను ఉత్సవానికి సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి పండగలను విజయవంతం చేయాలన్నారు. సిరిమాను ఉత్సవం కమిటీ అధ్యక్షులు డి.పి.దేవ్ మాట్లాడుతూ పదేళ్ల తర్వాత పండగలు జరుగుతున్నాయని చెప్పారు. పాత శ్రీకాకుళంలోని ముత్యాలమ్మ, నక్కవీధిలోని నూకాలమ్మ, సంతోషిమాత జంక్షన్‌లోని దుర్గమ్మ, మావూరువీధిలోని పెద్దమ్మ తల్లి, కొత్తపేటలోని సన్నాల పోలమ్మ అమ్మవార్లకు 36 రోజుల పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని చెప్పారు. సిరిమాను ఊరేగింపు సుమారు రెండున్నర కిలోమీటర్లకు పైగా సాగుతుందన్నారు. సమావేశంలో కేఆర్‌సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, తహశీల్దార్ గణపతిరావు, ఉత్సవ ప్రతినిధులు డి.పి.దేవ్, ఎల్.రామలింగేశ్వర స్వామి, మావూరు శేఖర్, నక్క శంకరరావు, కల్లేపల్లి సోంబాబు, కర్రి రంగాజి దేవ్, దేశెల్ల గోవింద మల్లిబాబు, ముప్పన శ్రీనివాస రావు, గుంటముక్కల పాపారావు, మింద్రాన రమేష్, అదపాక రాంబాబు, దాసరి తిరుమలరావు, సన్యాసి, సాధు గణేష్, గెంజి తాతారావు, గంగు పెద్దరమణ, ఆదినారాయణ, అశ్వనీకుమార్, నక్క రవికుమార్, లోకనాథం నాగరాజు పాల్గొన్నారు.